హత్య కేసులో నిందితుడి అరెస్టు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 13 (ప్రభ న్యూస్) : వ్యక్తిపై దాడి చేసి అతని మృతి కి కారణమైన నిందితుడిని అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం అర్బన్ సీఐ పి రమేష్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని సుగాలి కాలనీకి చెందిన భాణవత్ సురేష్ నాయక్ (40)నకరికల్లు మండలం చల్లగుళ్ళ అడ్డు రోడ్డుకి చెందిన వ్యక్తి. అయితే గత 16 సంవత్సరాల క్రితం చిలకలూరిపేట పట్టణం సుగాలి కాలనీ మార్కండేయ నగర్ కి చెందిన శ్రావణి బాయి తో వివాహం వివాహం అయింది. వారికి శశి నాయక్, రంజిత్ నాయక్ మగ సంతానం.మృతుడు సురేష్ నాయక్ డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన పట్టణంలోని సింగ్ నగర్ ప్రభుత్వ వైన్స్ వద్ద మద్యం సేవించేందుకు మృతుడు సురేష్ నాయక్ బామ్మర్ది రవితేజ స్నేహితులు వేణు, భీమా నాయక్, వెంకటేశ్వర్లు నాయక్ తో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో పాత కక్షల నేపథ్యంలో వెంకటేశ్వర్లు నాయక్ నాపరాయితో సురేష్ నాయక్ తలపై కొట్టాడు. ఈ దాడిలో సురేష్ నాయక్ తలకు గాయమై స్పృహ కోల్పోయాడు. దాంతో స్నేహితులు అతన్ని భార్య శ్రావణి బాయి కి అప్పగించారు. గాయపడిన సురేష్ నాయక్ ని భార్య పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అనంతరం మెరుగైన చికిత్స కొరకు గుంటూరు జి జి హెచ్ కు తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 11వ తేదీన సురేష్ నాయక్ మృతి చెందాడు. మృతుడి భార్య శ్రావణి బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు వెంకటేశ్వర్లు నాయక్ కొరకు గాలింపు చర్యలు చేపట్టి మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అరెస్టు చేశారు. నిందితుడిని అరెస్టు లో చాకచక్యం ప్రదర్శించిన అర్బన్ ఎస్సై జి పుల్లారావు, హెడ్ కానిస్టేబుల్ వై శ్రీనివాసరావు, కానిస్టేబుల్ బి శివశంకర్, హోంగార్డు వీరయ్య లను సీఐ అభినందించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

సాయికృష్ణ మృతదేహం

నరసరావుపేట క్రైం, ఫిబ్రవరి 13 (ప్రభ న్యూస్): రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా పమిడిమర్రు గ్రామానికి చెందిన మొగిలి సాయికృష్ణఅక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గురజాల ఫిబ్రవరి 13 (ప్రభ న్యూస్) గురజాల పట్టణంలో స్థానిక ఆర్ టి సి బస్ స్టేషన్ వద్ద గురజాల పట్టణానికి చెందిన దేవళ్ళ రాములమ్మ (62) అనే మహిళ తమ సమీప బంధువు కర్మకాండ లకు వెళ్ళి ఆటో లో గురజాల బస్ స్టేషన్ వద్ద దిగి వికలాంగుల కాలనీ లో ఉన్న తన ఇంటికి వెళ్ళుతూండగా ఎదురుగా వస్తున్న టిఫర్ లారి డి కొట్టడంతో మృతురాలు రాములమ్మ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది విషయం తెలుసుకున్న గురజాల యస్ ఐ అనంతకృష్ణ సంఘటన స్థలానికి చోటుచేసుకుని మృతి చెందిన రాములమ్మ ను పోస్టుమార్టం నిమిత్తం గుర జాల ప్రభుత్వ వైద్య శాల కు తరలించి ఏవిధంగా ప్రమాదం జరిగింది అని కేసు దర్యాప్తు చేస్తున్నారు

మొగిలి వెంకట సాయికృష్ణది ప్రమాదం కాదు..హత్య : బూదాల

బూదాల బాబూరావు ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న మృతుని బంధువులు

నరసరావుపేట, ఫిబ్రవరి 13 (ప్రభన్యూస్) : మొగిలి వెంకట సాయి కృష్ణ ది ప్రమాదం రోడ్డు కాదు హత్యే అని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు ఆరోపించారు. బాబురావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని పమిడిమర్రు గ్రామానికి చెందిన మొగిలి సాయి కృష్ణ వ్యవసాయ కూలీ చేసుకుని జీవన సాగిస్తూ ఉంటాడని, వారం రోజుల క్రితం నరసరావుపేట పట్టణానికి చెందిన ఆళ్ల శేఖర్ కు చెందిన ఏ1 చికెన్ పకోడీ సెంటర్ వద్ద ఇద్దరికీ వివాదం చోటు చేసుకుందని, దానిని మనసులో పెట్టుకొని సాయి కృష్ణ ని ఎలాగైనా అంతమందించాలనే ఉద్దేశంతో ఈ నెల 12 వ తేదీ రాత్రి సాయి కృష్ణ తన పని ముగించుకొని రాత్రి 10 గంటల సమయంలో తన స్వగ్రామం వెళ్ళుచుండగా ఆళ్ల శేఖర్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి వేగంగా మోటార్ బైక్ తో ఢీ కొట్టి హత్య చేశారని బాబురావు ఆరోపించారు. ఈ ఘటనపై పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా మృతుని బంధువులతోపాటు బీఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకి చేరుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం తో రాస్తారోకో విరమించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

గాయపడ్డ మల్లికార్జునరావు

నాదెండ్ల ఫిబ్రవరి 13. ప్రభన్యూస్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సంఘటన గుంటూరు కర్నూలు జాతీయ రహదారిపై మండలంలోని సాతులూరు వద్ద చోటుచేసుకుంది.108 అత్యవసర సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామానికి చెందిన మల్లికార్జునరావు నరసరావుపేట నుండి ద్విచక్ర వాహనంపై నుదురుపాడు వెళుతుండగా సాతులూరు గ్రామ సమీపాన గుంటూరు నుండి నరసరావుపేట వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి అదుపుతప్పి మల్లికార్జునరావు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో మల్లికార్జునరావు రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి ప్రథమ చికిత్స చేసి మల్లికార్జునరావును నరసరావుపేట వైద్యశాలకు తరలించినట్లు 108అత్యవసర సిబ్బంది తెలిపారు.

ఎస్‌కె మాబుకి టీడీపీ నాయకుల పరామర్శ

అచ్చంపేటఫిబ్రవరి 13 న్యూస్: మండలం లోని అచ్చంపేట గ్రామంలో పడమట బజారుకు చెందిన 58వ బూత్ కన్వీనర్ టిడిపి నాయకుడు ఎస్.కె మాబు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు మాబు ని టిడిపి నాయకులు వి కోటయ్య రాయుడు సాంబశివరావు చంటి పరామర్శించారు కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ఘటనాస్థలంలో సురేష్ మృతదేహం, పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న మృతుని బంధువులు

సత్తెనపల్లి,ఫిబ్రవరి13(ప్రభన్యూస్): మండలం గుండ్లూరు అడ్డరోడ్డు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన జరిగింది. సత్తెనపల్లి రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడికొండూరు మండలం, కొర్రపాడు గ్రామానికి చెందిన పగిడిపాటి సురేష్(25) అలియాస్ బుల్లి బాబు, సత్తెనపల్లి మండలం, పాకాల పాడు గ్రామంలో జరిగే వివాహానికి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యంలోని గండ్లూరు అడ్డరోడ్డు వద్ద మిర్చి లోడుతో వస్తున్న లారీ, సురేష్ వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం సురేష్ మృతదేహాన్ని సత్తనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉండగా మృతి చెందిన సురేష్ కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ అతని బంధువులు మంగళవారం సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు రహదారిపై ధర్నా నిర్వహించారు. ధర్నా వల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో, వారు ధర్నా విరమించారు. మృతునికి భార్య సుబ్బులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని తండ్రి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ ఎం రాజేష్ కుమార్ తెలిపారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

శ్రీకాంత్(ఫైల్)

చేబ్రోలు, ఫిబ్రవరి13(ప్రభన్యూస్): ఉరిపోసుకుని ఒక యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి సమయంలో చేబ్రోలులోని ఒడ్డెరపాలెంలో జరిగింది. బుద్ధా శ్రీకాంత్, అతని భార్యా మనస్పర్థల కారణంగా గత నాలుగేళ్ళ నుండి విడివిడిగా జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు వున్నారు. అయితే శ్రీకాంత్ తన తల్లి అయిన రమణ వద్దే నివసిస్తున్నాడు. సోమవారం రాత్రి బాతురూమ్‌లోకి వెళ్ళి చీరతో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లవారుఝామున తల్లి రమణ బాతురూమ్‌కు వెళ్ళగా అక్కడ తన కొడుకు వేలాడుతూ కనిపించేసరికి భీతిల్లిపోయి ఇరుగుపొరుగు వారిని లేపింది. ఈవిషయం పోలీసుల వరకు చేరడంతో చేబ్రోలు పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి మృతికి గల కారణాలపై ఆరా తీశారు. విచారణ నిమిత్తం మృతుడు శ్రీకాంత్ సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాంత్ ఆత్మహత్యకు గలకారణాలు తెలియాల్సివుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ప్రస్తుతానికి అనుమానస్పద మృతి క్రింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలులో భారీగా బంగారం, నగదు పట్టివేత

నిందితుల వివరాలు తెలుపుతున్న పోలీసులు

నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 13 (ప్రభ న్యూస్): రైల్లో భారీగా బంగారం, నగదు పట్టుకున్న సంఘటన మంగళవారం జరిగింది. వినుకొండ నుండి గుంటూరుకు రైల్లో వెళ్తున్న వ్యక్తి వద్ద అక్రమంగా తరలిస్తున్న బంగారం, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనివద్ద ఎటువంటి బిల్లులు లేక పోవడంతో రు.11 లక్షల నగదు, రు.29లక్షలు విలువచేసే బంగారాన్ని స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసిన నరసరావుపేట రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రజా ప్రకటన

నా క్షయింటు మాచర్ల వాస్తవ్యులు షేక్ ముదార్ సాహెబ్ కుమారుడు షేక్ అష్టల్ బాషా గారి సుంది సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

ది. 3-2-2024న నా క్షయింటు మాచర్ల సుంది గుంటూరుకు ఆర్టీసీ బస్సులో వెళ్లుటకు ప్రయత్నించిన సమయంలో తన యొక్క బ్యాగ్ బస్టాండ్‌లో పోగొట్టుకొనడం జరిగింది. ఆ బ్యాగులో ఈ క్రింది డాక్యుమెంట్లు కలవు.

1. ఒరిజినల్ పాస్ పోర్టు నెం: L9555090
2. ల్యాండ్ పాస్ బుక్ నెం: 07 N01410000627
3. రిజిస్టర్డు సేల్‌డీడ్ నెం: 230/2016 of S.R.O. మాచర్ల
4. స్థలం దస్తావేజు నెంబరు 11777 / 2019 of S.R.O. గుంటూరు

పై బ్యాగు ఎవరికైనా లభ్యమైన యెడల ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరు. అట్లు తెలియపరిచిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
జె.నాగేశ్వరరావు, బి.కాం.,బి.యల్.
అడ్వకేట్, రామటాకీసు వద్ద, మాచర్ల.
సెల్: 9440450973, 9966014374

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెలిపిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు హిరిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహ వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నేర్పుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 28.02.2024న మ॥12.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లింపవలసిన మొత్తం
జూబ్లిహిల్స్	101042516435	విష్ణుకుమార్ నామన	తండ్రి శంకర్‌రావు	3 29 107ఎ, కృష్ణానగర్, రామానుజకూటం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522006	14-06-2023	261465.07

వేలం తేది : 28.02.2024న మ॥12.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్